ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి





# ఇంటర్ పరీక్షలకు ఊరట

## ఆలస్యంగా వచ్చినా ఛాన్స్!

**కామారెడ్డి (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోర్డు కీలక ఊరటనిచ్చింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న "ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతి లేదు" నిబంధనలో సడలింపు ఇస్తూ, పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా చేరుకునే విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ టైం ఇవ్వాలని నిర్ణయించింది.

రాష్ట్రంలో ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి కనీసం గంట ముందే చేరుకోవాలని అధికారులు సూచించారు. -మిగతా 2లో..

## 'అరైవ్ ఆలైవ్'తో రోడ్డు భద్రతపై

# అవగాహన

### విద్యార్థులే మార్పుకు అంబాసిడర్లు కావాలి: సీపీ సాయి చైతన్య




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాల్లో ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరేలా చేయడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ ఆలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ -మిగతా 2లో..

## రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న

# యుద్ధం

- రేవంత్ రెడ్డిని ఓడించినందుకే కామారెడ్డి ప్రజలపై కక్ష కట్టారు
- కొడంగల్‌కి నిధులు కామారెడ్డికి గొడవలు
- బీజేపీ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

2 లో



# నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

## -సర్వం సిద్ధం చేసిన అధికారులు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి24 (ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపెరిండేంట్ వినోద మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి మార్చి 18 వరకు -మిగతా 2లో..



## రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న

# యుద్ధం



కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 24. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి కి ప్రయత్నించిన నేపథ్యంలో గత మూడు రోజులు గృహనిర్బంధంలో ఉన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి మద్దతుగా ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాంపు కార్యాలయంపై దాడులు అన్యాయం, అక్రమం అని ఖండించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం షబ్బీర్ అలీ నీ అడ్డం పెట్టుకొని ప్రోటోకాల్ పాటించడం లేదు ఇకపై యుద్ధమే ఉంటుంది. అది రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. రేవంత్ రెడ్డి నీ ఓడించినందుకే కామారెడ్డి ప్రజలపై కక్ష కట్టారనీ అన్నారు. కొడంగల్ కి నిధులు తీసుకెళ్తున్న రేవంత్ రెడ్డి కామారెడ్డి కి గొడవలు తెస్తున్నారని అన్నారు. బీజేపీ తోనే తెలంగాణ అధివృద్ధి సాధ్యం అని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయమే గెలుస్తుందని జోస్యం చెప్పారు.

## 'అరైవ్ ఆలైవ్'తో రోడ్డు భద్రతపై

# అవగాహన






పరిధిలో వారం రోజులపాటు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక విజయ హై స్కూల్‌లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, “రోడ్డు ప్రమాదం అనేది ఒక కుటుంబం రోడ్డు పాలవడమే” అని పేర్కొన్నారు. రోజూ అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో అవగాహన, ముందస్తు జాగ్రత్తలే నివారణకు మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై చైతన్యం పెంపొందించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులే అంబాసిడర్లుగా మారి తల్లిదండ్రులు, చుట్టుపక్కల ప్రజలు, పెద్దలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. పిల్లలు వాహనాలు నడపకూడదని స్పష్టం చేస్తూ, పెద్దలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఎస్‌హెచ్ఓ పి. ప్రసాద్, ఐరాడ్ మేనేజర్ వర్షా నిహాంత్, విజయ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాదేవి, ఉపాధ్యాయులు సుజాత, వసంత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పొందారు.

# నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

ఈ పరీక్షలు జరగనుండగా.నేటి నుంచి మొదటి సంవత్సరం,26 నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం పరీక్షా కేంద్రంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు.మండలంలో మూడు కళాశాలలు కలిపి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 239 మంది ,ద్వితీయ సంవత్సరం నుంచి 171 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆమె పేర్కొన్నారు.మాస్ కాపీయింగ్,ఇతర అవకతవకలకు వీలులేకుండా సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహిస్తామని,పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని విద్యార్థులు నిర్ణీత సమయానికి కంటే ముందుగానే కేంద్రాల్లోకి చేరుకోవాలని,నిర్ణిత సమయానికి ఐదు నిమిషాల తర్వాత వరకు పరిక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని ఆ సమయం దాటితే అనుమతించబోమని ఆమె పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆమె తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు ఊరట

5 నిమిషాల గ్రేస్ టైం

ట్రాఫిక్ సమస్యలు, రవాణా ఇబ్బందుల వల్ల విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 9:05 వరకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను మాత్రమే అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారికి ప్రవేశం ఉండదు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

పరీక్షలను మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా నిర్వహించేందుకు కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, వివరాల్లో పొరపాట్లు ఉంటే ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయడంతో పాటు సెక్షన్ 144 అమలు చేయనున్నారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే మూడు సంవత్సరాల పాటు డిబార్ చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నారు. కేంద్రాల్లో తాగునీరు, వైద్య సదుపాయాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ౼౼ ప్యాకెట్లు, విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అధికారులు సూచించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం

**మెండోరా: ఫిబ్రవరి/ 24 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాసంస్థను ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని సబ్జెక్టుల బోధన విధానం, విద్యార్థినుల హాజరు, రికార్డులు, బోధనా ప్రమాణాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అదేవిధంగా హాస్టల్‌లో వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, భోజన ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలను కూడా పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, సహాయక కార్యక్రమాలు, శిక్షణా విధానాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఇన్స్పెక్షన్ అనంతరం హాస్టల్ మేనేజ్‌మెంట్ పనితీరు మరియు విద్యార్థినులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. సంస్థలో నిర్వహణ విధానం సక్రమంగా కొనసాగుతోందని ప్యానెల్ సభ్యులు అభినందించారు.



## బంగారం భద్రమా! భారమా?

ధరలు పెరుగుతున్న కొద్దీ బంగారం అలంకరణ నుంచి పెట్టుబడిగా, గౌరవం నుంచి భారంగా మారుతోంది. మహిళల జీవనశైలి నుంచి పెళ్ళిళ్ళు, నేరాలు, వ్యాపారం దాకా పసిడి ప్రభావం భారతీయ సమాజాన్ని నిశ్శబ్దంగా కానీ లోతుగా మార్చేస్తుంది.) బంగారం,(స్త్రశీశ్రీస) వెండి ధరలు ఎడతెగకుండా పెరుగుతున్న ఈకాలంలో, అవి కేవలం మార్కెట్ సూచికలుగా మాత్రమే కాకుండా భారతీయ సమాజపు అంతర్లీన మార్పులకు ప్రతీకలుగా మారుతున్నా యి. ఒకప్పుడు శుభకార్యాల మెరుపుగా, కుటుంబ గౌర వానికి ప్రతిష్ఠగా భావించిన బంగారం నేడు భయం, భద్రత, పెట్టుబడి, సామాజిక ఒత్తిడి ఈ అన్నింటినీ కలగలిపిన సంక్లిష్ట అంశంగా మారింది. ధరల పెరుగుదల వేగం ఇదే విధంగా కొనసాగితే, రాబోయే రోజుల్లో భారతీయ జీవన శైలి, కుటుంబ వ్యవస్థ, వ్యాపార రంగం, శాంతిభద్రతలు అన్నింటిపైనా దీని ప్రభావం మరింత లోతుగా పడటం ఖాయం. భారతీయ మహిళల అలంకరణ అలవాట్లలో ఇప్ప టికే స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు వివాహాలు, శుభకార్యాలంటే భారీగా బంగారు ఆభరణాలు ధరించడం గౌరవ సూచికగా భావించేవారు. ఇప్పుడు అదే బంగారం (స్త్రశీశ్రీస)ధరించడం కంటే భద్రపరచడం ముఖ్యం అన్న ఆలోచన బలపడుతోంది. తేలికపాటి డిజైన్లు, లైట్వెయిట్జ్యూయలరీ, ఇమిటేషన్ ఆభరణాలు నెమ్మదిగా ప్రధాన ప్రవాహంలోకి వస్తున్నాయి. భవిష్యత్తులో ఈ ధోరణి మరింత బలపడితే, బంగారం అలంకరణ వస్తువుగా కాకుండా అవసరమైతే అమ్ముకునే ఆస్తిగా మాత్రమే మిగిలిపోయే పరిస్థితి రావచ్చు. ఇది మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను ఒకవైపు పరిమితం చేసి నట్టే కనిపించినా, మరోవైపు ఆర్థికంగా చైతన్యవంతమైన నిర్ణయాలకు దారితీసే అవకాశం కూడా ఉంది. ధరలు పెరిగే కొద్దీ బంగారం చుట్టూ నేరాల సంఖ్య పెరుగుతున్న వాస్త వాన్ని విస్మరించలేం. చైన్ స్నాచింగ్లు, ఇంటి దొంగతనాలు, జ్యూయలరీ షాపుల దోపిడీలు, ఇప్పటికే పోలీసు శాఖకు తలనొప్పిగా మారాయి.

రాబోయే కాలంలో ఈ నేరాలు మరింత వ్యవస్థీకృతంగా, సాంకేతికంగా మారే ప్రమాదం ఉంది. నకిలీ హాల్మార్కులు, తక్కువ క్యారెట్ బంగారం మోసాలు, ఆన్లైన్ జ్యూయలరీ లావాదేవీల్లో ఫ్రాడ్స్ వంటి కొత్త తరహా నేరాలు పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా ప్రజల్లో భయం పెరగడమే కాకుండా, బంగారంపై నమ్మకం కూడా క్రమంగా తగ్గే పరిస్థితి రావచ్చు. శాంతిభద్రతల పరి రక్షణకు పోలీసింగ్ విధానాలు కూడా సంప్రదాయ స్థాయి నుంచి సాంకేతిక ఆధారిత విధానాల వైపు మారాల్సిన అవసరం ఏర్పడుతుంది. ధరల పెరుగుదల బంగారాన్ని పెట్టుబడి సాధనంగా మరింత బలపరిచింది. భూమి, షేర్లు, ఇతర ఆస్తులు మార్కెట్ ఒడిదుడుకులకు లోనవు తున్న వేళ, బంగారం సేఫ్ హెవన్గా కనిపిస్తోంది. అయితే భవిష్యత్తులో భౌతిక బంగారం కొనుగోలు కంటే గోల్డ్ బాండ్స్, గోల్డ్ ఈటీఎఫ్లు, డిజిటల్ గోల్డ్ వంటి మార్గాలే ప్రధానంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంట్లో దాచుకునే బంగారం స్థానంలో డీమ్యాట్ ఖాతాల్లో కనిపించే బంగారం కొత్త సాధనంగా మారవచ్చు. ఇది దొంగతనం భయాన్ని తగ్గించినా, బంగారానికి ఉన్న సంప్రదాయ భావో ద్వేగబంధాన్ని కొంతమేర తగ్గించే అవకాశం ఉంది. జ్యూయ లరీ వ్యాపార రంగం ఈ మార్పుల మధ్య తీవ్రమైన సవాళ్ల ను ఎదుర్కొంటోంది. ధరలు పెరగడంతో వినియోగదారులు కొనుగోలు సామర్థ్యం తగ్గుతోంది. స్టాక్ నిర్వహణ ఖర్చులు, భద్రతా ఏర్పాట్లు, బీమా, కార్మికుల మజూరీలు అన్నీ కలిపి వ్యాపారంపై భారంగా మారుతున్నాయి. భవిష్యత్తులోచిన్న, సంప్రదాయ జ్యూయలరీ షాపులు నిలబడటం కష్టమవుతుం డగా, పెద్ద కార్పొరేట్ చైన్లు, బ్రాండెడ్ షోరూములు మార్కె ట్ను ఆక్రమించే అవకాశం ఉంది. దీని ప్రభావం ఉపాధి రంగంపైనా పడవచ్చు. నైపుణ్యం కలిగిన కార్మికులు కూడా కొత్త పరిస్థితులకు తగినట్లుగా తమ వృత్తిని మార్చుకోవాల్సి న పరిస్థితి రావచ్చు.

# గర్గుల్ గ్రామంలో శ్రీ శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ 35వ వార్షికోత్సవం

**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ అమ్మవారి 35వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. నాలుగు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాలు ఫిబ్రవరి 22, 2026 ఆదివారం నాడు ఘనంగా ప్రారంభమై ఫిబ్రవరి 25, 2026 బుధవారం వరకు కొనసాగుతున్నాయి. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి, ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఉత్సవాల తొలి రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని అలంకరించారు. ఫిబ్రవరి 23, 2026 సోమవారం మధ్యాహ్నం ఒకటి గంట నుండి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గర్గుల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సజావుగా సాగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 24, 2026 మంగళవారం ఉదయం 11 గంటల 10 నిమిషాలకు శ్రీ జమదగ్ని--రేణుకాదేవిల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హారతులు ఇస్తూ దేవదంపతుల ఆశీస్సులు కోరుకున్నారు. కళ్యాణోత్సవం అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవడం విశేష ఆకర్షణగా నిలిచింది. డప్పుల మోగింపులు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామమంతా భక్తిరసంతో నిండిపోయింది. ఈ మహోత్సవంలో గర్గుల్ గ్రామ సర్పంచ్



చింతాల దివ్య రవితేజ గౌడ్, గౌడ కుల సంఘాల నాయకులు, గర్గుల్ గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు గ్రామ యువత స్వచ్ఛందంగా సేవలందించారు. భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, పారిశుధ్య తదితర సౌకర్యాలను కల్పించారు.
ఫిబ్రవరి 25, 2026 బుధవారం బోనాల వనప్రవేశ కార్యక్రమంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో గ్రామానికి సుభిక్షం, శాంతి, ఐశ్వర్యాలు చేకూరాలని భక్తులు ప్రార్థించారు. మొత్తం మీద గర్గుల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ 35వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, విజయవంతంగా సాగుతున్నాయి. గ్రామ ప్రజల ఐక్యతకు ఈ ఉత్సవాలు ప్రతీకగా నిలిచాయి.

# నర్సన్నపల్లి - రాఘవపూర్ -క్యాసంపల్లి తండ అంగన్వాడి కేంద్రాలపై ఐసిడిఎస్ అధికారుల సమగ్ర తనిఖీ



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నర్సన్నపల్లి, రాఘవపూర్, క్యాసంపల్లి తండ ప్రాంతాల మూడు అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ కామారెడ్డి ప్రాజెక్టు ఇన్‌చార్జి సీడీపీఓ పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజలు సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. కేంద్రాల పనితీరు, పిల్లల సంక్షేమ కార్యక్రమాలు, పోషకాహార పంపిణీ, రికార్డుల నిర్వహణపై విస్తృతంగా సమీక్షించారు.

పిల్లల ఆరోగ్యం -- పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ

చిన్నారుల హాజరు పట్టికలు, ఎత్తు--బరువు నమోదులను పరిశీలించి పోషకాహార లోపం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ సమయానికి అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

పరిశుభ్రత -- పారదర్శకతకు చర్యలు

ప్రతి అంగన్వాడి కేంద్రంలో చెత్త బుట్టలను ఏర్పాటు చేయించి, వంటగది శుభ్రతను కట్టుదిట్టంగా పాటించాలని సూచించారు. మెనూ చార్ట్‌ను గోడపై స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు, తల్లిదండ్రుల కోసం ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయించారు. సేవలలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అక్షరాభ్యాసం, శ్రీమంతాలు, అన్నప్రాసనలు నిర్వహణ

ఈ గ్రామాల అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

టీచర్లు -- ఆయాలతో సమావేశం

మూడు కేంద్రాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు సమావేశంలో పాల్గొని కేంద్రాల నిర్వహణపై వివరాలు అందించారు. సీడీపీఓ పద్మ, సూపర్వైజర్ పద్మజలు సేవల నాణ్యత పెంపు, హాజరు శాతం వృద్ధి, పోషకాహార అవగాహనపై తగు సూచనలు చేశారు.

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో నర్సన్నపల్లి సర్పంచ్ రవి, రాఘవపూర్ సర్పంచ్ వినీల సీబీఈ పాల్గొని అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

క్యాసంపల్లి తండలో ప్రత్యేక సమీక్ష

క్యాసంపల్లి తండ అంగన్వాడి కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, ఆహార నాణ్యత, రికార్డుల నిర్వహణపై సవివరంగా తనిఖీ చేసి తగు మార్గదర్శకాలు అందించారు.
అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పునాది వంటివని, వాటి బలోపేతానికి గ్రామ ప్రజల భాగస్వామ్యం అవసరమని సీడీపీఓ పద్మ పేర్కొన్నారు. ఈ సమగ్ర తనిఖీతో కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడి, పిల్లలకు మెరుగైన సేవలు అందుతాయని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.




# అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహణ



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 24 బిక్కనూరు (ప్రజాజ్యోతి)**
బిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు వివిధ గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను ఆశా కార్యకర్తలు తీసుకొచ్చి, రక్త పరీక్షలు, ఎత్తు, బరువు, రక్తపోటు పరీక్షలు, పౌష్టికాహార విలువలను గర్భిణీ స్త్రీల అందరికీ తెలియజేశారు. హెచ్ పి ఎల్ సి టెస్ట్ కొరకు గర్భిణీలందరూ బ్లడ్ టెస్ట్ చేయించుకోవాలని వైద్యాధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో, ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ వన శ్రీ, ఎమ్మెల్ హెచ్ పి ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ హేమలత, మంజుల, శ్యామల,సూపర్వైజర్ రాజమణి, సువర్ణ పాల్గొన్నారు.

# రైతు వేదికలో శిక్షణా తరగతులు



**కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 24 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**
బిక్కనూరు పట్టణంలోని రైతు వేదికలో ఎంపీడీవో అధ్యక్షతన వార్డు మెంబర్లకు మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాచాపూర్ గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లందరికీ, ప్రభుత్వ పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, వార్డు సమస్యలను ఎలా పరీక్ష పరిష్కరించాలి అనేదానిపై ఈ శిక్షణలో తెలిపారు.

# మెనూ ప్రకారం అందని మధ్యాహ్నం భోజనం

**- భిక్కనూరు జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో టీజీవిపి ఆకస్మిక తనిఖీ**
**- మెనూ పాటించడం లేదు**

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 24 భిక్కనూరు (ప్రజా జ్యోతి)
బిక్కనూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీజీవిపి మండల అధ్యక్షుడు భరత్ రాజ్ మధ్యాహ్న భోజనాన్ని తిని చూశాడు. నాణ్యమైనటువంటి, పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించట్లేదని. మెనూ పాటించడం లేదని వినతి పత్రాన్ని ప్రధాన ఉపాధ్యాయురాలు కి అందజేశాడు. ఈ కార్యక్రమంలో టీజీవిపి సభ్యులు విజయ్, యోగేష్, అభి, ఓంకార్, ధనుష్ పాల్గొన్నారు.



# లక్ష్మణ్ రాథోడ్‌కు ఇండియన్ బెస్ట్ ఇన్స్పిరేషన్ అవార్డు

**గాంధారి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**
మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం వ్యాయామ ఉపాధ్యాయుడు, బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లక్ష్మణ్ రాథోడ్‌కు ప్రతిష్టాత్మక "ఇండియన్ బెస్ట్ ఇన్స్పిరేషన్ అవార్డు" లభించింది. న్యూఢిల్లీలోని గ్యాన్ ఉదయ్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులను వాలంటీర్ల ద్వారా సర్వే నిర్వహించి ఎంపిక చేస్తోంది. ఈ క్రమంలో క్రీడా రంగంలో సేవలను గుర్తిస్తూ లక్ష్మణ్ రాథోడ్‌ను ఉత్తమ క్రీడా ప్రేరణ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. గత 17 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగం చేస్తూ, చదువుతో పాటు క్రీడల్లో మెళుకువలు నేర్పిస్తూ అనేకమంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో ప్రతి ఏడాది వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నిరుపేద, అనాథ పిల్లలకు ఉచిత క్రీడా శిక్షణతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ క్రీడల ద్వారా ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించవచ్చని వారికి మార్గనిర్దేశనం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే శ్రేష్ఠ భారత్ సంస్థ ప్రతినిధులు కూడా తన సేవల వివరాలు సేకరించినట్లు తెలిపారు. దేశ, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్లతో పాటు బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ప్రోత్సాహంతో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి కృషి కొనసాగిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ క్రీడాకారుల్లో పుట్టుకతోనే శారీరక దృఢత్వం ఉంటుందని, వారికి సరైన శిక్షణ కల్పిస్తే అంతర్జాతీయ స్థాయికి ఎదగగలరని ఆయన అభిప్రాయపడ్డారు. పేద పిల్లలకు చేయూతనందించడం గర్వంగా ఉందని, ఈ అవార్డు తన సేవలకు మరింత ప్రేరణనిచ్చిందని తెలిపారు. కరోనా అనంతరం అవార్డును పోస్టు ద్వారా అందజేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ నగేశ్ సూచించినట్లు ఆయన చెప్పారు. లక్ష్మణ్ రాథోడ్‌కు అవార్డు లభించడం పట్ల ఫౌండేషన్ చీఫ్ ప్యాట్రాన్ గుగ్లోత్ సురేందర్, ఎస్జీఫ్ సెక్రెటరీ హీరాలాల్, మాజీ జెడ్పీటీసీ శంకర్ నాయక్ తదితరులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.




# కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల వివరాల పై కలెక్టర్ శ్వేత పత్రం విడుదల చెయ్యాలి

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 24. (ప్రజాజ్యోతి)**
కబ్జా దారుల కోరలనుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు రక్షిస్తూ కబ్జా కారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి నగర శాఖ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు చరణ్ మాట్లాడుతూ 1964 లో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందించిన 264 ఎకరాల 4 గుంటల భూమిని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలకు ఎన్ని ఎకరాలు కేటాయించారో సర్వే నంబర్లతో సహా వాటి భూముల వివరాలను ప్రభుత్వ అధికారులు మీడియా సాక్షిగా ప్రజలకు తెలియజేయాలి అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మీకు విన్నవిస్తుంది. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు పైన రిజిస్ట్రేషన్ అయిన భూమి వివరాలు మ్యాప్ తో సహ మీరు తెలియజేస్తూ మొత్తం 264 ఎకరాల 4 గుంటల భూమి యొక్క పూర్తి వివరాలు మీరు మీడియా సాక్షిగా ప్రకటించాలని, 2021 లో చేపట్టిన కళాశాల భూముల సర్వే వివరాలను ప్రజా క్షేత్రంలో ఉంచాలని, అలాగే అక్రమంగా కళాశాల భూమిని కబ్జా చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, కబ్జాదారుల కోరల నుండి కళాశాల భూమిని కాపాడాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ సంజయ్, కార్యకర్తలు పవన్,విష్ణు,చరణ్,రాకేష్,భారత్, సిద్ధు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# ఐవిఎఫ్ బాధితులకు అండగా ఉంటుంది

## – పదివేల విలువైన ప్రోటీన్ పౌడర్ అందజేత

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 24. (ప్రజాజ్యోతి)**

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళల కోసం జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ సూచనల మేరకు పదివేల రూపాయల విలువైన ప్రోటీన్ పౌడర్ ను జిల్లా కార్యదర్శి,జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి కి ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు ఎర్రం చరణ్ గుప్త, ఎర్రం ఈశ్వర్ గుప్తా సహకారంతో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సమాజంలోని పేదలు,బాధితులకు ఎల్లవేళలా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)అండగా ఉంటుందని, ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,ఐవిఎఫ్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మార్గదర్శకత్వంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. మానవ జీవితానికి సేవతోనే సార్థకత ఉంటుందని, ఆ మార్గంలోనే ఐవిఎఫ్ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,సభ్యులు పాల్గొనడం జరిగింది.




# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సదాశివనగర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని ఉత్నూర్ గ్రామానికి చెందిన గోగునూరు బాలవ్వ, దొడ్లే రాజేశ్వర్ రావు లకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గైని రాజయ్య, మాజీ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రావు, గ్రామ అధ్యక్షులు అరిగే గణేష్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య పనులు వేగవంతం


## -గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్



**రామారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని నూతనంగా కురువుదీరిన పాలక వర్గం చురుకుగా గ్రామంలో పేరుకుపోయిన డ్రైనేజీ లో పేరుకుపోయిన మురికిని చెత్తాచెదారం తొలగించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, 13వ వార్డు మెంబర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి రూ.21,000 విరాళం

**గాంధారి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంకు మాజీ ఎంపిటిసి కామెల్లి బాల్‌రాజ్ స్వామి వారు తమ వంతుగా రూ.21,000 విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఈ విరాళాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి దాతృత్వం మరింత మందికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దొల్లు రమేష్, మల్లేష్, కొండే రాజయ్య, గంగి రామకృష్ణ, సాయిలు, దేమే లింగం, మెకానిక్ శంకర్, దేపాలే సంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోచంపాడు ఉన్నత పాఠశాలలో రోడ్డు ప్రమాదాలు-నివారణ-జాగ్రత్తలపై అవగాహన సదస్సు

**మెండోరా: ఫిబ్రవరి/ 24 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండలంలోని పోచంపాడు ఉన్నత పాఠశాలలో "రోడ్డు ప్రమాదాలు-నివారణ" పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రొద్దుటూరు మమత అధ్యక్షత వహించగా మెండోర పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సుహాసిని ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు-నివారణ-జాగ్రత్తలపై అవగాహన కలిగించి చైతన్య పరిచారు. ఎస్సై సుహాసిని మాట్లాడుతూ టూ వీలర్స్ నడిపించే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు .వెహికల్స్ నడిపేవారు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలు తీసుకొని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, యువత డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని హితవు పలికారు. యువత గంజాయి సేవించి, మద్యం మత్తులో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, తల్లిదండ్రులు,గురువులు పిల్లలను గంజాయి సేవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులచే మత్తు పదార్థాలు సేవించబోమని,మైనార్టీ తీరని పిల్లలమైన




మేము వెహికల్స్ నడపమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీమొద్దీన్, కవిత,సురేంధర్,ధర్మపురి, భూపతి,గోపి తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్ ఆరోగ్య ఉపకేంద్రం వద్ద బోరు ఏర్పాటు

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 24 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామపంచాయతీ పరిధిలో వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. మంగళవారం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం వద్ద బోరు వేయించినట్లు గ్రామ సర్పంచ్ సంద్ర లతా శంకర్ తెలిపారు.

వేసవిలో నీటి కొరత తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ఆరోగ్య ఉపకేంద్రానికి నిరంతర నీటి సరఫరా అందేలా ఈ బోరు ఉపయోగపడుతుందని ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి వెల్లడించారు. ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం కట్టుబడి పనిచేస్తుందని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, వార్డ్ సభ్యులు పాప గంగారెడ్డి, తలారి హేమంత్, కొమ్మటి గంగాధర్, ఒడ్డెం మౌనిక, అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి,




గంభీరావుపేట్ అఖిల్, బుక్య గంగాధర్, మేకల సంధ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు.

## ఎంఈవో కట్ట ఆంజనేయులు

**రెంజల్, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ పాఠశాల పాఠశాల ఆవరణలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కట్ట. ఆంజనేయులు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు కు వివిధ రకాల నృత్యాలతో వీడ్కోలు సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇప్పుడు కష్టపడి చదివితేనే భవిష్యత్తులో విద్యార్థుల కు ఉజ్వలమైనటువంటి భవిష్యత్తు ఉంటుందని గత సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు 100% అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు బహుమతిగా అందించడం గర్వకారణమని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పట్టుదల, పోటీ తత్వంతో చదివి అధిక మార్పులు సాధించి మండల స్థాయి, జిల్లా స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం అభ్యసించిన ఎందరో విద్యార్థిని, విద్యార్థులు ఉన్న స్థాయినీ అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. గతంలో తాను నీలా పాఠశాలలో విద్యాభ్యాసం అభ్యసించిన తీపి గుర్తులను గుర్తు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో నేర్పించిన పాఠాలను ఆలంబించుకొని పదవ తరగతి పరీక్షలలో అధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచి రాబోయే విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి కిషోర్, రాష్ట్ర బాధ్యులు శంకర్,నాందేవ్, నీలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ,దూపల్లి ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి,గ్రామ సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి ఉప సర్పంచ్ మానసరాకేష్ రెడ్డి ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు




# రెండు రోజు వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

## -8 మంది గైర్హాజరు



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):**

పంచాయితీ రాజ్ చట్టంపై వార్డు సభ్యులకు శిక్షణ తరగతులలో భాగంగా మంగళవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండు రోజు వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అధికారులు వార్డు సభ్యులకు స్థానిక సంస్థల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు రోజు శిక్షణలో భాగంగా మండలంలోని 112 మంది సభ్యులకు గాను 104 మంది హాజరయ్యారని,8 మంది గైర్హాజరయ్యని ట్రైనింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్,ట్రైనింగ్ అధికారులు, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోతి బిందు కంటి వైద్య శిబిరం



**ప్రజాజ్యోతి పోతంగల్**

పోతంగల్ మండలంలోని కేంద్రంలో సోంపూర్ గ్రామంలో మంగళవారం కోటగిరి లయన్స్ క్లబ్ వారిచే ఉచిత మోతి బిందు శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో 118 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 20 మందికి మోతి బిందు గుర్తించి బోధన్ లైన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, కోటగిరి లైన్స్ క్లబ్ కార్యదర్శి నార్ల శ్రీనివాసరావు, కోశాధికారి గోగినేని హనుమంతరావు, స్థానిక సర్పంచ్ భర్త సంజయ్, ప్రశాంత్, అంకుష్ స్వామి, వైద్య సిబ్బంది హనుమంతరావు ,ఎమ్మార్పీఎస్ పోచీరమ్ తదితరులు పాల్గొన్నారు

# అంకాపూర్ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం

**ఆర్మూర్,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**




ఆర్మూర్ మండలం అంకాపూర్ శివారులో నరసింహ స్వామి గుడి దగ్గర కోమన్ పల్లి గ్రామానికి చెందిన బండారి గంగాధర్, అతని భార్య దేవిక మోటార్ సైకిల్ పై ఆర్మూర్ వస్తుండగా నిజామాబాద్ నుండి ఆర్మూర్ కు వస్తున్న లారీ అది వేగంగా వచ్చి ముందు వెళ్తున్న మోటర్ సైకిల్ ను ఢీకొనగా గంగాధర్,అక్కడికక్కడే మరణించగా ఆయన భార్య తీవ్ర గాయాలతో సీరియస్ గా ఉండగా సిరి హాస్పిటల్ లో చేర్చారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ సమాచారాన్ని అందించారు.

## డిఈఈ స్వామి దాస్, ఏఈ నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ అడప శ్యామ్

### -గ్రామ అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లాలో గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయాలనే లక్ష్యంతో క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ కామారెడ్డి డిఈఈ స్వామి దాస్ గారిని, ఏఈ నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగింది.

ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న మరియు ప్రతిపాదిత అభివృద్ధి కార్యక్రమాలపై సర్పంచ్ అడప శ్యామ్ సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా గ్రామంలో తాగునీటి సరఫరా సమస్యలు,రోడ్ల అభివృద్ధి, కాలువల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై చర్చించారు. ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన సాంకేతిక సిబ్బందిని పంపించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు సాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

డిఈఈ స్వామి దాస్ ఏఈ నరేష్ సర్పంచ్ వినతిని శ్రద్ధగా విని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామానికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా



సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని సర్పంచ్ అడప శ్యామ్ పేర్కొంటూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తామని చెప్పారు. క్యాసంపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 24. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా యందు మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.ఇట్టి కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ, జయరాజ్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, బషీర్ ఆర్ఎల్సి, విజిలెన్స్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా డిఎంహెచ్వో గా రవీందర్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 24. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓగా రవీందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు.

## ఉసురు తగిలింది మీకు, తగిలేది మీకే

### - జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**



ప్రజల ఉసురు తగిలి, మీరు ఎక్కడున్నారో, ఇంకా తగిలేది కూడా మీకేనని బి ఆర్ ఎస్ చేసిన పాపాలకు కాంట్రాక్టర్లు ఇబ్బంది పడుతున్నారని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. మన ఊరు మనబడి పథకాన్ని తీసుకువచ్చి కాంట్రాక్టర్లకు డబ్బులు అందించని ఆనాటి మీ ప్రభుత్వం, మీ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎన్ని అబద్ధాలు ఆడిన ప్రజలు గమనిస్తారని హరీష్ రావుకు సూచించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి, కాంట్రాక్టర్లకు ఒక రూపాయి ఇవ్వకుండా పనులు చేయించుకున్న ఉసురు మీకే తగులుతుందని పేర్కొన్నారు. సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో , మీరు చేసిన పాపాలకు ప్రజల ఉసురు తగిలి మీరు ఎక్కడున్నారో తెలుసుకోవాలని, ఇకనైనా ఫామ్ హౌస్లను వదిలి ప్రజల్లో ఉండాలని, చట్టసభల్లో పాల్గొని ప్రజాపాలనకు సహకరించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణా పనులను పరిశీలించిన సర్పంచ్

**డోంగ్లి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మంగళవారం పరిశీలించారు, గ్రామ సర్పచ్ సుజాత శివారెడ్డి లబ్ధిదారులతో మాట్లాడి..... ఇల్లు నిర్మాణానికి సంబంధించిన బిల్లులు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు, పనుల్లో నాణ్యత పాటించాలని. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శశిధర్,లబ్ధిదారులు పాల్గొన్నారు,



## కేటీఆర్ కు ఘన స్వాగతం



**సదాశివనగర్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం కుప్రియాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బారాస శ్రేణులు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ జైల్లో పెట్టిన విషయమై పరామర్శించడానికి అదిలాబాద్ వెళు తున్న కేటీఆర్ కు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తల సంతోషాన్ని చూసి సంబరపడ్డ కేటీఆర్ కార్యకర్తలను తన కుటుంబ సభ్యుల చూసుకుంటామని పేర్కొన్నారు. ఎవరికి ఆపద వచ్చినా భయపడవలసిన అవసరం లేదని పార్టీ అన్ని విధాలు అండగా ఉంటాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస సీనియర్ నాయకులు పడిగెలరాజేశ్వరరావు, మాజీ జెడ్పిటిసిలు తానాజీ రావు, కమిలి నర్సింలు, గాంధారి టిఆర్ఎస్ అధ్యక్షుడు శివాజీ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, కపిల్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాలబైరవ స్వామిని దర్శించుకున్న సివిల్ జడ్జి

**రామారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఇసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పుణ్యక్షేత్రం ను మంగళవారం సిద్దిపేట్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్ వారి తల్లి స్వామివారిని దర్శించుకుని అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు.తదుపరి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బి. ప్రభు,అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొని పాల్గొన్నారు.



## మొక్కజొన్న రైతులకు డబ్బులు చెల్లించాలి.

**సదాశివనగర్ ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి సింగిల్ విండోలో విక్రయించిన మొక్కజొన్న పంట డబ్బులను వెంటనే చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మాజీ జెడ్పిటిసి ఆధ్వర్యంలో రైతులు సొసైటీ కార్యాలయానికి చేరారు. ఈ సందర్భంగా సీఈవో దేవేందర్ అధికారులతో మాట్లాడాలని తమ చేతిలో ఏం లేదని సమాధానం ఇచ్చారు. దీంతో అక్కడి నుండి మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు మార్క్ ఫైడ్ డిఎం శశిధర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. రెండు రోజుల్లోగా మొక్కజొన్న రైతుల బకాయిలు విడుదల అవుతాయని అంతవరకు ఓపిక పట్టాలని ఆయన కోరారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ద్వారా ఉన్నతాధికారులకు వివరించామని రైతులు ఆందోళన చెందవద్దని తప్పకుండా డబ్బులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం లింగం, గడ్డమీది వెంకట్రావు, ప్రభాకర్, రాజేశ్వరరావు, రాజయ్య, సారంగ బాబా తదితరులు ఉన్నారు



# ఉపాధి హామీ పనుల పరిశీలన.

రెంజల్, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలం పేపర్ మిల్ గ్రామంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి పనులను పేపర్ మిల్ గ్రామ సర్పంచ్ జుబెరుద్దీన్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుబెరుద్దీన్ ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకం ఏప్రిల్ నుండి ప్రధానమంత్రి వి జి రామ్ జి రామ్ నామకరణం చేపడుతూ పని దినాలు ప్రతి కూలి సభ్యునికి 125 రోజులు పెంచుతున్నట్లు గుర్తు చేశారు. ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీలతో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. కూలీలు సమయపాలన పాటించి కొలతల ప్రకారం పనులు పూర్తి చేపట్టాలని తెలిపారు. ఉపాధి పనులు చేపడుతున్న కూలీలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు నీడ తీసుకోవడానికి టెంట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించి కూలీలను ఆదుకోవాలని క్షేత్ర సహా సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుబేరుద్దీన్, ఉప సర్పంచ్ అఫ్జల్ ఖాన్, క్షేత్రస్థాయి సిబ్బంది నసీర్ ఉపాధి హామీ కూలీలు, తదితరులు ఉన్నారు.



## రెండు నెలల పసికందుని చంపిన కిరాతకులను ఉరితీయాలి

దర్పల్లి: ఫిబ్రవరి /24 (ప్రజా జ్యోతి)
ధర్పల్లి లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు వీరి కార్యక్రమం ప్రారంభించక ముందే అనుమతులు లేకుండా ఇలాంటి చర్యలు చేయవద్దని పోలీసులు అడ్డు కొన్నారు దాకి నిరసనగా నినాదాలు చేస్తూ ర్యాలీని విరమించుకున్నారుఈ సందర్భంగా సాంబేటి సుమన్ మాట్లాడుతూ రెండు నెలల పసికందును కిరాతకంగా చంపిన 8 మంది ఉరితీయాలని అన్నారు బాలయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో రజకులు అయినటువంటి వారు వారి పనిలో భాగంగా గుడికి రంగులు వేసి అంత శుభ్రపరిచారు పూజలు నిర్వహించిన అగ్రకులాలు వారు మమ్మల్ని గుడిలోకి రానివ్వక పోవడం తొ గొడవ జరిగింది దాంట్లో భాగంగా వారు కొబ్బరికాయలు ఉన్న స్టోర్ గదికి తీసుకెళ్లి కిరాతకంగా దాడి చేశారు దాడిలో భాగంగా రెండు నెలల పసి పిల్ల అయినటువంటి ఆ పాపను కాళ్లతో తొక్కుతూ చంపారు వారిని వెంటనే పోలీసులు గుర్తించి తగిన శిక్ష విధించాలని వారు కోరారు



# నూతనప్రజాప్రతినిధులకుగౌరవ సన్మానం

### – అయ్యప్ప పౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస్,

ఆర్మూర్,ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి)

ఆర్మూర్ పట్టణంలో అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు, వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లను సన్మానించారు.అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరు కౌన్సిలర్లను ఒక చోటకు చేర్చి సన్మానించడం గొప్ప విషయం అని అన్నారు. 36 మంది కౌన్సిలర్లు ఒక చోటుకు చేరడం గతంలో ఇప్పుడు జరగలేదని అది అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాత్రమే జరిగిందని అన్నారు.ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నామని,పాలకవర్గ సభ్యులు కూడా తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్ లు, నాయకులు మెడిసిటీ దాము, ఫౌండేషన్ ప్రెసిడెంట్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ చేపూర్ గణేష్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ వన్నెల్ దేవి లావణ్య, ముఖ్య సలహాదారులు రిటైర్డ్ ఎంఈవో సాయన్న, మెంబర్లు లింబాద్రి గౌడ్,మల్లేష్ గౌడ్, ఒడ్డేన్న, చిన్నారెడ్డి,నరేష్ ప్రముఖులు తమ్మీ శ్రీనివాస్,వెంకట్ రామిరెడ్డి,గిరి,శెట్పల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## కాలబైరవ స్వామి టెండర్ ప్రక్రియ పూర్తి

రామారెడ్డి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)
శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం గ్రామము ఇస్సన్నపల్లి-రామారెడ్డి దేవస్థానంలో లో దేవస్థానమునకు సంబంధించిన వస్తువుల గురించి లిస్ట్ కొటేషన్స్ సీల్డ్ కవర్స్ కొటేషన్స్ ఆరు వస్తువులకు గాను 22 కొటేషన్స్ వచ్చినవి.ఈ యొక్క సీల్డ్ కొటేషన్స్ ను సహాయ కమిషనర్ దేవాదాయశాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ చిన్నయ్య సమక్షంలో దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యుల సమక్షంలో ఓపెన్ లోయస్ట్ కొటేషన్స్ ఆమోదముకు పై అధికారులకు పంపడం జరిగినది. అని ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, సిబ్బంది నాగరాజు, భరత్, అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మెండోరా కేజీబీవీ జూనియర్ కళాశాలకి స్పెషల్ ఆఫీసర్ సందర్శన





మెండోరా: ఫిబ్రవరి /24 (ప్రజా జ్యోతి)
మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం /జూనియర్ కాలేజ్ ను, మండల స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయ స్వామి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలో విద్యా ప్రమాణాలు, హాస్టల్ సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థినుల హాజరు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై బోధన విధానాలపై సూచనలు ఇచ్చారు.అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థినులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించి, రేపటి నుండి జరగబోయే పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉన్నత లక్ష్యాలతో పై చదువులకు వెళ్లాలని ప్రోత్సహించారు. క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం విజయానికి మూలాధారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మోర్తాడ్ ఉదయ్

కమ్మర్ పల్లి ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి
కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన మోర్తాడ్ ఉదయ్ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్ తెలిపారు. కమలాకర్ ఉదయ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.మోర్తాడ్ ఉదయ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గాల సంక్షేమం,విద్యా మరియు ఆర్థిక అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

